తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



"వార్త"చిత్రం

## గోవిందుని ఆలయానికి
# మబ్బులఛత్రం

వాతావరణంలో మార్పుతో మంగళవారం ఉదయం తిరుమల వెంకన్న ఆలయంపై వెండిమబ్బులు గొడుగులా కమ్మేశాయి. ఓ పక్క సూర్యుని కిరణాలతో బాటు మబ్బులు కప్పేసిన ఈ అద్భుతం శ్రీవారి భక్తులను కట్టిపడేసింది.

ఫోటో: టి.శ్రీనివాసులు-ఫోటోగ్రాఫర్, తిరుమల

## సామాన్యభక్తులు సంతోషంగా
# వైకుంఠద్వార దర్శనం

**-పటిష్ట ప్రణాళిక...సమన్వయంతో సేవలు**
**-నడకమార్గంలో భక్తుల భద్రతకు మరింత ప్రాధాన్యత**
**-టిటిడి ఈఓ ధర్మారెడ్డి**

తిరుమల, జనవరి 2(ప్రభాతవార్తప్రతినిధి:



వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని 2023 డిసెంబరు 23 నుంచి ఈ నెల 1వ తేదీ వరకు పదిరోజుల పాటు 6.47 లక్షల భక్తులకు శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం కల్పించామని టిటిడి ఈవో ఏవి ధర్మారెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో మంగళవారం ఈవో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వారికి నిర్దేశించిన సమయంలోనే సంతృప్తికరంగా స్వామివారి వైకుంఠ ద్వార దర్శనం కల్పించామన్నారు. దర్శించుకున్న భక్తులతోపాటు అన్నప్రసాదాలు స్వీకరించిన భక్తుల సంఖ్య గతం కంటే పెరిగిందని చెప్పారు. అధిక సమయం వేచి ఉండకుండా నివారించేందుకు టైంస్లాంట్ టోకెన్లు జారీచేశామన్నారు. 10 రోజులకు కలిపి విఐపి బ్రేక్ దర్శనానికి సంబంధించి మొత్తం 19,255 టికెట్లు జారీచేశామని,18,578 మంది హాజరుకాగా, 677మంది(3.3 శాతం) గైర్హాజరయ్యారని తెలిపారు. దాతలకు బ్రేక్ దర్శనానికి సంబంధించి ఆన్‌లైన్‌లో 6,858 టికెట్లు బుక్ చేసుకున్నారని, 6,388 మంది హాజరుకాగా ,470 మంది గైర్హాజరయార్యరని వివరించారు. శ్రీవాణి దాతలకు మొత్తం 20 వేల ఎస్ఇడి టికెట్లు జారీ చేశామని, 19,083 మంది హాజరుకాగా ,917 మంది గైర్హాజరు అయ్యారని తెలిపారు. రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి సంబంధించి మొత్త 2.25 లక్షల టికెట్లను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్నారని , 1,97,527 మంది హాజరుకాగా 27,476 మంది గైర్హాజరయ్యారన్నారు. సర్వదర్శనం టైంస్లాట్ టోకెన్లు మొత్తం 4.23 లక్షలు మంజూరు చేశామని, 3,24,102 మంది హాజరుకాగా , 90,850 మంది గైర్హాజరయ్యారు. అదేవిధంగా ఈ పదిరోజులు 40.20 కోట్లు రూపాయలు హుండీ కానుకలు రాబడి వచ్చిందన్నారు. అలిపిరి నడకమార్గంలో ఏర్పాటుచేసిన ట్రాప్ కెమెరాల ద్వారా చిరుత, ఎలుగుబంటి సంచారాన్ని గుర్తించినపుడు వెంటనే భక్తులకు అప్రమత్తం చేసి తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం,విజివో నందకిషోర్, క్యాటరింగ్ ప్రత్యేకాధికారి శాస్త్రి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఎంఎస్ బాబుకు షాక్

## మరోసారి పోటీ చేయడానికి దక్కని వైకాపా అభ్యర్థిత్వం - ఈ సారి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్‌కు ఛాన్స్!

చిత్తూరు, జనవరి 2 ప్రభాతవార్త:

వైకాపా అధిష్టానం పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబుకు షాక్ ఇచ్చింది. 2024 అసెంబ్లీ ఎన్నికలు మరో నాలుగు నెలల్లో జరుగనుండటంతో పూతలపట్టు నుండి మరోసారి వైకాపా నుండి పోటీ చేయడానికి పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే ఎంఎస్ బాబుకు ఛాన్స్ ఇవ్వలేమని స్పష్టం చేసింది. ఈ మేరకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎమ్మెల్యే ఎంఎస్ బాబును పిలిచి తన మనసులోని మాటను స్పష్టం చేయడంతో మరోసారి ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి ఛాన్స్ వస్తుందని అప్పటి వరకు ఆశలు పెట్టుకొన్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబుకు షాక్ తగిలింది. 2024 ఎన్నికల్లో పూతలపట్టు నుండి గత అసెంబ్లీ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థిత్వం దక్కని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్‌కు అవకాశం లభించనుంది. చిత్తూరు రూరల్ మండలంకు చెందిన ఎమ్మెల్యే ఎంస్ బాబు 2019 అసెంబ్లీ ఎన్నికల ముందు అనూహ్యంగా తెరపైకి వచ్చారు. అప్పటికే పూతలపట్టు ఎమ్మెల్యేగా వున్న డాక్టర్ సునీల్‌కు వైకాపా అధిష్టానం పార్టీ అభ్యర్థిత్వం మరోసారి ఖరారు చేయకుండా మొండి చేయి చూపి ఎంఎస్ బాబుకు పార్టీ అభ్యర్థిత్వం ఖరారు చేసింది. 2019 ఎన్నికల్లో ఎంఎస్ బాబు వైకాపా అభ్యర్థిగా పోటీ చేసి 30 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. నియోజకవర్గ పరిధిలోని మండలాల వైకాపా నాయకుల నుండి ఎమ్మెల్యే ఎంఎస్ బాబు పలు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. నియోజకవర్గ పరిధిలోని ఓ జడ్పీటిసీ సభ్యురాలి నుండి నామినేటెడ్ పదవి ఇప్పిస్తానని ఆమె నుండి డబ్బులు తీసుకొని ఆపై పదవి ఇప్పించకపోవడంతో ఆమె మాట్లాడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అలాగే విద్యుత్ సబ్ స్టేషన్లలో కాంట్రాక్ట్ బేసిస్ కింద ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురు అభ్యర్థుల నుండి డబ్బులు తీసుకొని వారికి ఉద్యోగాలు ఇప్పించలేదని ఆరోపణలు ఇప్పటికీ వున్నాయి. నియోజకవర్గ పరిధిలోని మెజార్టీ వైకాపా నాయకులు ఎమ్మెల్యే ఎంఎస్ బాబుపై అసంతృప్తితో వుండటం, ఐప్యాక్ సంస్థ సైతం ఇదే తరహా నివేదికను పార్టీ అధిష్టానంకు ఇవ్వడంతో ఎమ్మెల్యే ఎంఎస్ బాబు 2024 ఎన్నికల్లో వైకాపా నుండి పోటీ చేయడానికి అవకాశం లేకపోతుంది.

## నేనేమి చేశాను నేరం!

### పూతలపట్టు ఎమ్మెల్యే బాబు ఆవేదన

చిత్తూరు, కాణిపాకం, జనవరి 2 ప్రభాతవార్త:



ఐదేళ్ళు ఎమ్మెల్యేగా సొంత పార్టీకోసం,తన నియోజవర్గ ప్రజల కోసం కష్టపడి పనిచేశాను. అయినా రానున్న ఎన్నికల్లోకు తనకు అవకాశం లేదని, పూతలపట్టు టిక్కెట్ ఆశించవద్దని ముఖ్య మంత్రి జగన్ చెప్పడం బాధకలిగించిందని ఎంఎస్ బాబు ఆవేదనతో సంచలన వ్యాఖ్యలు చేశారు. వైకాపా అధిష్టానం దళిత ఎమ్మెల్యేలను చులకన చేసి చూస్తోందని, అగ్రవర్గాలకు చెందిన కొంత మంది ఎమ్మెల్యేలు 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోతారని తెలిసినా వారికి జరుగనున్న ఎన్నికల్లో అభ్యర్థిత్వాలు ఖరారు చేసి తన ఒక్కడి పేరు మాత్రమే అభ్యర్థిత్వం ఇవ్వడం లేదని చెప్పడం ఏమిటని నిలదీశారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి పూతలపట్టు నియోజకవర్గ పరిధిలో మంచి పేరు వచ్చేలా చేశానని, ఇంత చేసినా తనకు ఎన్నికల్లో అభ్యర్థిత్వం ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గత నాలుగున్నర సంవత్సరాలుగా ఒక్కసారి సైతం పిలిచి మాట్లాడలేదని, ఇప్పుడు ఒక్కసారిగా నీ పనితీరు బాగలేదు, నీ స్థానంలో ఇతరులకు అవకాశం ఇస్తానని చెప్పడం ఎందుకో తెలియడం లేదన్నారు. ఏడాదికి ఒకసారైన ఎమ్మెల్యేలను పిలిచి మాట్లాడి నియోజకవర్గ పరిస్థితులను వివరించి ఇలా చేయకండి! ఇలా చేయండి! అని సలహా ఇచ్చి వుంటే కదా! ఇప్పటికిప్పుడు నీ పెర్ఫామెన్స్ బాగలేదని ప్రక్కన పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. 2024 ఎన్నికల్లో పూతలపట్టు నుండి తనను వైకాపా అభ్యర్థిగా ప్రకటించక పోవడం తాను చేసిన తప్పు ఏమిటో తనకు తెలియడం లేదన్నారు. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని పునరాలోచించాలని ఆయన కోరారు.

## విద్యుత్ షాక్‌కు గురై
# లారీ డ్రైవర్, క్లీనర్ మృతి

చిల్లకూరు, జనవరి 2, ప్రభాతవార్త



విద్యుత్ షాక్‌కు గురైన డ్రైవర్,క్లీనర్ మృతి చెందిన దృశ్యం

మండలంలోని చింతవరం గ్రామ సమీపంలో ఓ కాటా వద్ద లారీ డ్రైవర్, క్లీనర్ 33కెవి విద్యుత్ లైన్ల కింద లారీకి గ్రీస్ కొడుతుండగా మరో డ్రైవర్ సీటులో కూర్చొని హైడ్రాలిక్‌ను ఒక్కసారిగా పైకి లేపడంతో లారీ డోరు విద్యుత్ వైర్లు టచ్ కావడంతో విద్యుత్ షాక్‌కు గురై ఒకరు అక్కడే మృతి చెందారు. మరొకరు ప్రాణాపాయ స్థితిలో ఉండగా చికిత్స నిమిత్తం గూడూరుకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. డ్రైవర్ సీట్‌లో ఉన్న ముఖష్ కుమార్ ఒక్కసారిగా బయటికి ఎగిరి దూకడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. పోలీసుల వివరాలు మేరకు జార్ఖండ్ రాష్ట్రంలోని ఆజారాబాదు జిల్లాలోని పదిర్మా గ్రామం చెందిన బేరేంద్ర కుమార్ (21),జార్ఖండ్ రాష్ట్రంలోని కోడిర్మా జిల్లాలోని గుంబోబాదివాది గ్రామానికి చెందిన మనిషా చౌదరి (21) అనే లారీ డ్రైవర్, క్లీనర్‌లు మృతి చెందారు. డ్రైవర్ సీట్‌లో ఉన్న ముఖేష్ కుమార్‌కి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న గూడూరు డిఎస్పి నారాయణరెడ్డి, ఎస్ఐ ఎం. అంజి రెడ్డిలు సిబ్బందితో కలిసి ఉన్న స్థలం చేరుకుని ప్రమాదాన్ని గల కారణాలు తెలుసుకుని కేసు నమోదు చేసి మృతిదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రాంతీయ వైద్యశాలకి తరలించారు. మృతి చెందిన ఇద్దరు వ్యక్తులు గత ఐదు సంవత్సరాల నుండి అక్కడ పనిచేస్తున్నట్లు వారు తెలిపారు. మృతి చెందిన ఇద్దరికి వివాహం కాలేదు.

# తిరుపతి, చంద్రగిరి బాధ్యతలు ఇద్దరు యువనేతలకే !

### వారసులపై వైసిపి అధిష్టానం మరింత విశ్వాసం
### అభినయ్, మోహిత్‌రెడ్డి నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు





తిరుపతి, జనవరి 2(ప్రభాతవార్త:

తిరుపతిజిల్లాలో అందరూ ఊహించినట్లే తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాల వైసిపి బాధ్యతలు ఇద్దరు యువనేతలకే అప్పగిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మొగ్గుచూపారు. ఆ ఇద్దరు నేతలు ఇప్పటికే నియోజకవర్గాల్లో ప్రజలతో మమేకమై బలంగా పార్టీ కోసం పనిచేస్తున్నారు. ఇద్దరు యువనేతలపై విశ్వాసంతో వైసిపి అధిష్టానం ఎట్టకేలకు మొగ్గుచూపింది. మంగళవారం రాత్రి 27నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలను నియమిస్తూ వెలువడిన ఉత్తర్వుల్లో తిరుపతి నియోజకవర్గానికి ప్రస్తుతం తిరుపతినగరపాలక కౌన్సిల్ ఉపమేయర్‌గా పూర్తిస్థాయిలో ప్రజలకోసం పనిచేస్తున్న భూమన అభినయ్‌రెడ్డి పేరు, చంద్రగిరి నియోజకవర్గానికి తిరుపతి రూరల్ ఎంపిపి, తుడ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిలకు అవకాశం కల్పించింది. ఈ ఇద్దరు యువనేతలు ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యేలుగా, వైసిపిలో కీలకంగా ఉన్న, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు మరింత దగ్గరగా నమ్మిన నేతలుగా చలామణి అవుతున్న తిరుపతి ఎమ్మెల్యే,టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిల వారసులు కావడం మరీ విశేషం. ఈ ఇద్దరు యువనేతలపై పూర్తి విశ్వాసం ఉంచిన సిఎం జగన్, వైసిపి అధిష్టానం రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయనుంది. ప్రజాక్షేత్రంలోనూ ఇద్దరు యువనేతలు తమదైన పట్టుసాధించి ప్రజలకు మరింత దగ్గరయ్యారు. నిత్యం ఏదో ఒక చోట ప్రజలతో కలసి తిరుగుతూ భవిష్యత్ నాయకులుగా ప్రచారం చేస్తున్నారు. ఎంతో కీలకమైన తిరుపతి,చంద్రగిరి నియోజకవర్గాల ఇన్‌ఛార్జి బాధ్యతలు ఇద్దరు యువనేతలు ఎంత వరకు సానుకూలంగా మలచుకుని ప్రజల మనసులు గెలుచుకుంటారనేది మరో నాలుగునెలలు వేచిచూడాల్సిందేనని జనం చర్చ మొదలుపెట్టారు.

# ప్రభుత్వ వైద్యం పేదలకు మరింత చేరువ

### జగనన్న ఆరోగ్య సురక్ష ఓ అద్భుతం : జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్



చంద్రగిరి, జనవరి 2 ప్రభాతవార్త:

ప్రభుత్వ వైద్యాన్ని నిరుపేదలకు మరింత చువేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముందడుగులు వేసినట్లు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తెలిపారు. మండల పరిధిలోని పనపాకం పంచాయతీలో మంగళవారం ఆయన జగనన్న ఆరోగ్య సురక్ష (2వ విడత) శిబిరాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఓ అద్భుతమని కొనియాడారు. ఇందులో 7 రకాల వైద్య పరీక్షలను నిర్వహించడంతో పాటు 118 రకాల మందులను రోగులకు అందుబాటులో ఉంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మండల స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలించి మందులు అందుబాటులో వుండే విధంగా చూడాలని వైద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఆరోగ్య శ్రీ పథకం, జగనన్న ఆరోగ్య సురక్ష పథకాలపై వాలంటీర్లు ఇంటింటికీ వెళ్ళి కరపత్రాలను పంచుతూ ప్రజల్లో అవగాహన పెంపొందింపజేయాలని అన్నారు. అనంతరం ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు, వైసిపి యువజన నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆయనతో కలసి జగనన్న సురక్ష కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మావిళిరెడ్డిగారి హమేంద్రకుమార్ రెడ్డి, తహాశీల్దార్ శిరీషా, డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీహరి, డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, అరుణ, సులోచన దేవి, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు నాణ్యమైన వైద్యం - డిప్యూటీ సిఎం నారాయణస్వామి

4లో

# పెట్రోల్‌బంక్‌లో రూ.2.40 లక్షలు దోపిడి

ఎస్ఆర్‌పురం, జనవరి 2 ప్రభాతవార్త:

ఎస్ఆర్‌పురంలోని ఐఓసి పెట్రోల్ బంకులో సోమవారం అర్థరాత్రి ఓ ముసుగు దొంగ చొరబడి 2.40 లక్షల రూపాయలను దోపిడి చేసుకెళ్ళాడు. ఎస్ఐ షెక్షావలీ కథనం మేరకు చిత్తూరు-పుత్తూరు జాతీయ రహదారి ప్రక్కనే వున్న ఐఓసి పెట్రోల్ బంకులో సోమవారం రాత్రి ఓ ముసుగు దొంగ చొరబడి సిబ్బంది నిద్రిస్తున్న సమయంలో లాకర్‌లో వున్న 2.40 లక్షల రూపాయలను దొంగలించాడు. ఆపై చిత్తూరు-పుత్తూరు జాతీయ రహదారిలో లక్ష్మీపురం సర్కిల్ వద్ద వున్న నయారా పెట్రోల్ బంకు వద్దకు వెళ్ళి ఆఫీసు తలుపులు పగలకొట్టడానికి ప్రయత్నించాడు. తలుపులు రాకపోవడంతో ముసుగు దొంగ అక్కడి నుండి వెళ్ళిపోయినట్లు తెలుస్తోందని ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు పెట్రోల్ బంకు యాజమాని గోపి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ షేక్షావలీ తెలిపారు.

# ఇసుకమేటలు, నేలకోతల్లోనే వరినాట్లు

## పరిహారం కోసం అన్నదాతలు ఎదురుచూపులు



రైటప్-4.ఇసుకమేటలు వేసిన పంటపొలాల్లోనే వరినాట్లు వేసిన దృశ్యం

తొట్టంబేడు, జనవరి 2 ప్రభాతవార్త

మిచెంగ్ తుఫాను వల్లఅన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు. ముఖ్యంగా తొట్టంబేడు, కెవిబి పురం, బుచ్చినాయుడుకండ్రిగ, కెవిబిపురం మండలాల్లో పంటపొలాలు నేలకోతలు, ఇసుకమేటలు ఏర్పడ్డాయి. తొట్టంబేడు మండలంలోని చోడవరం, సిద్దిగుంట, చియ్యవరం, కాసరం, గుండేలిగుంట రాంబట్లపల్లి, చేమూరు గ్రామాల్లో ఎక్కువగా ఇసుకమేటలు ఏర్పడ్డాయి. అయితే చెరువులు నిండి కలుజుల ద్వారా నీరు పంటపొలాలపై ప్రవహించడంతో నేలకోతలు, ఇసుకమేటలు ఎక్కువయ్యాయి. అయితే అన్నదాతలు చేసేదేమీలేక అలాగే వదిలేసి వరినాట్లు వేయడం గమనించదగ్గ విషయం. తుఫాను ప్రభావం అన్నదాతలపై తీవ్ర ప్రభావం చూపించిందని చెప్పవచ్చును. తిరుపతి జిల్లా తూర్పు మండలాలలైన శ్రీకాళహస్తి డివిజన్‌లోని సహాయ వ్యవ సాయ సంచాలకుల కార్యాలయంలో డివిజన్‌లోని ఐదు మండలాల్లో నాలుగు మండలాల్లో మొత్తం నష్టపరిహారం అంచనావేసి ప్రభుత్వానికి నివేదికలు పంపినట్లు ఎడిఎ రమేష్ సూచించారు. మొత్తం చిన్న, సన్నకారు రైతులు నష్టపోయినట్లు వివరించారు. డివిజన్ పరిధిలోని ఏర్పేడు, బుచ్చినాయుడు కండ్రిగ, తొట్టంబేడు, కెవిబిపురం మండలాల్లోనే ఎక్కువగా ఇసుకమేటలు, నేలకోతలుకు పంట పొలాలు గురికాగా కెవిబిపురం మండలంలో ఒక హెక్టారులో పంట నష్టం జరిగిందన్నారు.

ఇసుకమేటలు పరిశీలిస్తే ఏర్పేడు మండలంలో 2.99హెక్టార్లలో చిన్న సన్నకారు రైతులు మొత్తం 12మంది, బుచ్చినాయుడ ుకం డ్రిగ మండలంలో 31.47 హెక్టార్లలో 87మంది రైతులకు నష్టం కలి గిందని, తొట్టంబేడు మండలంలో 29.7హెక్టార్లలో మొత్తం 123మంది రైతులు నష్టపోయార న్నారు. కెవిబిపురం మండలంలోని 64.16హెక్టార్లలో 230 మంది అన్నదాతలు నష్టపోయారన్నారు. ఇక నేలకోతల వల్ల బుచ్చినాయుడుకండ్రిగ మండలంలో 10.8హెక్టార్లలో 27మంది రైతులు నష్టపోయారని, తొట్టంబేడు మండలంలో 7.6 హెక్టార్లలో 34మంది రైతులు నష్టపోయారని, కెవిబిపురం మండలంలో 23.05 హెక్టార్లలో 56మంది రైతులునష్టపోయారని ఇక కెవిబిపురం మండలంలో కేవలం ఒక హెక్టారులో పంటనష్టం జరిగిందని నివేదికలను సిద్ధం చేశారు. అయితే ప్రభుత్వం మాత్రం ఏమేరకు పరిహారం ఇస్తారో అన్నదాతలు వేచి చూస్తున్నారు.

### ప్రభుత్వానికి నివేదికలు పంపాం..ఎడిఎ



మిచెంగ్ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో రబీసీజన్‌లో పూర్తిగా నష్టపోయిన అన్నదాతల వివరాలను సమగ్రంగా పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలను పంపామని శ్రీకాళహస్తి సహాయ వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లోని ఐదు మండలాల్లో నాలుగు మండలాల్లో తీవ్ర నష్టం జరిగిందని ఇందుకు సంబందించి పూర్తిస్థాయిలో నివేదికను సిద్ధం చేశామన్నారు. త్వరలోనే అన్నదాతలకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందుతుందన్నారు.

## 25న కళాశాల విద్యార్థులకు
# మాక్ పోల్ : కలెక్టర్

చిత్తూరు, జనవరి 2 ప్రభాతవార్త:

పోలింగ్ సరళిపై అవగాహన నిమిత్తం కళాశాల, పాఠశాల విద్యార్థులకు ఈ నెల 25వ తేదీన మాక్ పోల్ నిర్వహించాలని కలెక్టర్ సగిలి షన్మోహన్ జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం స్వీప్ యాక్టివిటీస్ నిమిత్తం కలెక్టర్ సగిలి షన్మోహన్ వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్‌లో స్వీప్ యాక్టివిటీని బిఎల్ఓలు నిర్వహించాలని, ఓటు హక్కు నమోదు ప్రక్రియ, ఓటర్లుగా వున్న వారు తమ ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలో అవగాహన కల్పించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులను సమన్వయం చేసుకొని మృతి చెందిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించే ప్రక్రియను పక్కాగా చేపట్టి పూర్తి చేయాలన్నారు. కళాశాల స్థాయిలో ఎలెక్టోరల్ లిటరసీ క్లబ్బులు ఏర్పాటు చేయడం ద్వారా యువ ఓటర్ల నమోదు ప్రక్రియ, ఓటు హక్కు వినియోగింపై అవగాహన పెంచాలన్నారు. స్వీప్ యాక్టివిటీస్‌లో భాగంగా శాఖల వారీగా డ్వామా, ఐసిడిఎస్, జిల్లా విద్యాశాఖ, జిల్లా పరిషత్, మున్సిపల్ కమీషనర్లు వారు చేయబోయే కార్యక్రమాలకు సంబంధించి ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్ఓ రాజశేఖర్, జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి, డ్వామా పిడి గంగాభవానీ, మెప్మా పిడి రాధామ్మ, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ, ఐసిడిఎస్ పిడి నాగశైలజ, డిఎల్‌డిఓ రవికుమార్, మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ, ఆర్డీఓలు చిన్నయ్య, మనోజ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసులు, సుజన, ఐసిఓఎల్ డిప్యూటీ కలెక్టర్ భవానీ, మున్సిపల్ కమీషనర్లు నరసింహప్రసాద్, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలు వినూత్న నిరసన

కుప్పం, జనవరి 2 ప్రభాతవార్త



తమ డిమాండ్ల సాధన కోసం ఇరవై రెండు రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ కార్య కర్తలు మంగళవారం వినూత్న నిరసన తెలిపారు. తమ డిమాండ్ల పత్రాన్ని దున్నపో తుకు అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయపరమైన తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేదాకా సమ్మె విరమించేది లేదన్నారు. వేతనాలు 26వేలు చెల్లించాలని, నాణ్యమైన సరుకులు అ ందించాలని డిమాండ్ చేశారు. అర్హులకు పదోన్నతులు కల్పించాలన్నారు.

## రామకుప్పం వైకాపా ప్రధాన కార్యదర్శిగా మోహన్‌నాయక్

కుప్పం(రామకుప్పం), జనవరి 2 ప్రభాతవార్త



రామకుప్పం మండల వైకాపా ప్రధాన కార్యదర్శిగా పెద్ద తాండా పంచాయతీ సర్పంచ్ మోహన్ నాయక్‌ను నియమిస్తూ ఎమ్మెల్సీ,జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు. సిఎం వైఎస్ జగనో ్మహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి, ఎమ్మెల్సీ భరత్, మండల కన్వీనర్ బాబురెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## అంబేద్కర్ భవన నిర్మాణంకై దళిత నేతల రిలేదీక్ష

వి.కోట, జనవరి 2 ప్రభాతవార్త




వి.కోట పట్టణంలో అంబేద్కర్ భవనం నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ వి.కోటలో దళిత నేతలు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత తెదేపా పాలనలో భవన నిర్మాణంకు 28సెంట్ల స్థలం మంజూరు చేశారని పునాదులు వేసి పిల్లర్లు సైతం ఏర్పాటుచేశారన్నారు. అనంతరం అయిదేళ్ల కాలంలో ఈ భవన నిర్మాణ పనులు ముందుకు సాగలేదన్నారు. మరో పక్క స్థలం సైతం ఆక్రమణకు గురవుతోందని వాపోయారు. భవన నిర్మాణం చేపట్టాలని అధికారులు, పాలకుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదన్నారు. కార్యక్రమంలో దళిత నేతలు గణపతి, వినోద్, శివరాం, విశ్వనాథ్, గిరి, సుబ్రమణ్యం, శంకర్‌రావు, దొరస్వామి, గుణ, గుర్రప్ప, బాలాజీ, వేణు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా మహిళా నాయకురాలు చంద్రకళచే అన్నదానం

కుప్పం, జనవరి 2 ప్రభాతవార్త



చిత్తూరు జిల్లా తెలుగు మహిళ కార్యదర్శి చంద్రకళ మంగళవారం కుప్పంలో పెద్ద ఎత్తున అన్నదానం జరిపారు. స్థానిక అన్న క్యాంటీన్ ద్వారా తన జన్మదినం సందర్భంగా సుమారు మూడు వందల మందికి అన్నదానం జరిపారు. ఈసందర్భంగా చంద్రకళను పార్టీ నేతలు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నేతలు రాజ్‌కుమార్, సత్యేం ద్రశేఖర్, శాంతారాం, కన్నన్, ఆర్ముగం, కాణిపాకం వెంకటేష్, విశ్వనాథనాయుడు, శ్రీనివాసులు, రమేష్, అనసూయ, సుగుణమ్మ, పుష్ప, శకు ంతల, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యంకు జగనన్న పెద్దపీట : జడ్పీటిసి సుకుమార్

వెదురుకుప్పం, జనవరి 2 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల ఆరోగ్యంకు పెద్ద పీటవేశారని అందుకే పేదల వద్దకే వైద్య సేవలు తీసుకువ చ్చారని జడ్పీటీసి చలంపాళ్యం సుకుమార్ పేర్కొన్నారు. మండలంలోని నల్లవెంగనపల్లె సచివాలయంలో రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కార్పొరేట్ స్థాయి వైద్య సదుపాయాలు అందజేయడమే లక్ష్యంగా కార్యక్రమం అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రజల వద్దకు వైద్య సేవలను తీసుకువచ్చిన ఘనత మన ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. వైద్య సేవలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని చూచించారు. అనంతరం వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుష్ప, ఇవోపిఆర్‌డి పురుషోత్తం, వైద్యాధికారులు, నాయకులు శివాజీ, రోగులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేల్‌మరవత్తూరుకు ఉచిత బస్సులు

చిత్తూరురూరల్, జనవరి 2 ప్రభాతవార్త:



చిత్తూరురూరల్ మండలం తుమ్మింద పాళ్యం పంచాయతీ లోని ఓంశక్తి భక్తులు మంగళవారం మేల్‌మరు వత్తూరు వెళ్లడానికి జిజెఎం ట్రస్ట్ అధ్యక్షుడు జగన్‌మోహన్ ఏడు ఉచిత బస్సులను ఏర్పాటుచేసారు. ఈ క్రమంలో భాగంగా ట్రస్ట్ నిర్వాహకులు గురజాల చెన్నకేశవులనాయుడు ఓంశక్తి భక్తులకు ఉచితంగా చీరలను పంపిణీ చేయడంతో పాటు అన్నదానం ఏర్పాటుచేసి బస్సులకు ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్రను ప్రారంభించారు.

## కుప్పం అభివృద్ధి చంద్రబాబు చలవే

– తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం

కుప్పంరూరల్, జనవరి 2 ప్రభాతవార్త

కుప్పం నియోజకవర్గ అభివృద్ధి మాజీ సిఎం చంద్రబాబునాయుడు చలవేనని కుప్పం తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు.



మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1989లో నియోజకవర్గంలో ఒకే రోడ్డు ఉండేదన్నారు. అనంతరం చంద్రబాబు సిఎం అయ్యాక గ్రామ గ్రామానికి రోడ్లు, డ్రైనేజీలు, పాఠశాలలు మౌలిక వసతులు కల్పించారన్నారు. కుప్పంలో ఆధునాతన వ్యవసాయపద్ధతులకు శ్రీకారం చుట్టారన్నారు. నేడు కుప్పంకు గుర్తింపు ఉందంటే అది చంద్రబాబుతోనే సాధ్యమైందన్నారు. కుప్పంలో చంద్రబాబును ఓడించడం కల్లఅన్నారు. ఈ సారి ఎన్నికల్లో చంద్రబాబుకు లక్ష మెజార్టీ సాధనే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. మహిళా అధ్యక్షురాలు అనసూయ మాట్లాడుతూ వైకాపా పాలనలో కుప్పం అభివృద్ధి కుంటుపడిందన్నారు. హంద్రీ–నీవా పనులు పూర్తి కాకుండా గతంలో అడ్డుకుంది వైకాపా నేతలే అని ప్రజలకు తెలుసన్నారు. కుప్పంలో చంద్రబాబును ఓడించాలని భారీగా డబ్బులు పంచుతారని, ఓటర్లను బెదిరిస్తున్నారని ఆరోపించారు. కుప్పం అభివృద్ధికి చంద్రబాబే ఎమ్మెల్యేగా ఉండాలని ప్రజలే కోరుకుంటున్నారన్నారు. వైకాపాకు ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, మాజీ జడ్పీటిసి బేటప్పనాయుడు పాల్గొన్నారు.

## 7న చౌడేపల్లిలో ఉచిత కంటి వైద్యశిబిరం

చౌడేపల్లి, జనవరి 2 ప్రభాతవార్త

మండల కేంద్రమైన చౌడేపల్లి ఉన్నతపాఠశాల ఆవరణంలో ఈనెల 7న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు పాఠశాల పూర్వపు విద్యార్థుల సంక్షేమ సంఘం(1977–78)నాయకులు తెలిపారు. గత 15యేళ్ళుగా ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఉచిత కంటి వైద్యశిబిరంలో బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి వైద్య నిపుణులు పరీక్షిస్తారనీ, ఆపరేషన్‌కు అర్హులైన వారికి ఉచిత శస్త్ర చికత్స, రవాణా వుంటుందనీ, కంటి సమస్యలున్న వారు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## నాటుసారా ఊట ద్వంసం

సదుం, జనవరి 2 ప్రభాతవార్త



మండల పరిదిలో దాడులు చేసి నాటుసారా ఊటను ద్వంసం చేసినట్లు ఎస్ఐ మారుతి తెలిపారు. మంగళవారం మొరవపల్లె పంచాయతీ గాదేవారిపల్లె గ్రామ పరిసరాలలో సదుం పోలీసులు దాడులు చేశారు. ఈదాడులలో 1600 లీటర్ల నాటుసారా ఊటను గుర్తించి ద్వంసం చేశారు., అదేవిధంగా 20 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. సారా తయారు చేస్తున్న వ్యక్తి పారిపోయాడని త్వరలోగుర్తించి పట్టుకుని కేసు నమోదు చేసి రిమాండుకు పంపిస్తామని ఎస్సై తెలిపారు.

## సీఎం రిలీఫ్ చెక్కు పంపిణీ

సదుం, జనవరి 2 ప్రభాతవార్త



మండల పరిదిలోని ఒకవ్యక్తికి సీఎం రిలీఫ్ చెక్కును మంగళవారం అందజేశారు. గొంగివారి పల్లెకు చెందిన వెంకట్రామయ్య కుమారుడు అవసరాల కుమారస్వామి ఇటీవల అనారోగ్యం పాలయ్యాడు. ఆతను తన ఆరోగ్యం బాగయ్యేం దుకు సహాయం చేయమని మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డికి వినతి పత్రాన్ని ఇటీవల అందజే శారు. దానికి స్పందించిన ఆయన ముఖ్యమ ంత్రి సహాయనిధి నుంచి రూ.50వేలు మంజూరు చేయించారు. ఈచెక్కును మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జడ్పీటీసీ సోమశేఖరరెడ్డి ద్వారా బాదితుడికి అందజేశారు. కార్యక్రమంలో గొంగివారిపల్లె మాజీ సర ్పంచి నారాయణరెడ్డి, మండల వైకాపా అద్యక్షుడు రెడ్డెప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌ను కలిసిన 'గురజాల' జగన్

చిత్తూరురూరల్, జనవరి 2 ప్రభాతవార్త:



చిత్తూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, జిజెఎం ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు గురజాల జగన్‌మోహన్ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలసి దుశ్శాలువతో సత్కరించి, పూలబొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నారాలోకేష్ ప్రొఫెషనల్స్ 100రోజుల యాక్షన్ ప్లాన్‌తో సిద్ధం కావాలని, ప్రజలను చైతన్యం చేసి మన ప్రభుత్వం రావాల్సిన అవసరం గురించి విపులంగా వివరించాలని సూచించినట్లు, అలాగే రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో గెలిచేలా ప్రతి ఒక్కరు కృషి ఛేయాలని కోరినట్లు జగన్‌మోహన్ తెలిపారు.

## గడ్డివామి దగ్ధం

చౌడేపల్లి, జనవరి 2 ప్రభాతవార్త

గడ్డివామి దగ్ధమై రూ. 20వేల వరకు ఆస్థినష్టం సంభవించిన సంఘటన మంగళవారం చౌడేపల్లిలో చోటు చేసుకొంది. మండలంలోని ఎ.కొత్తకోట పంచాయతీ అంకుతోటపల్లికి చెందిన వెంకట్రమణకు గ్రామంలో గడ్డివామి వుంది. గుర్తు తెలియని వ్యక్తులు పొగతాగి బీడిముక్కలు గడ్డివామిపై పడేయడంతో మంటలు వ్యాపించాయి. గుర్తించిన చుట్టుపక్కలవారు మంటలను అదుపు చేసేలోపు గడ్డివామి కాలి బూడిదయింది. పుంగనూరు నుంచి అగ్నిమాపక సిబ్బంది సుబ్రమణ్యం, సుమన్, ఇమ్మానుయేల్, కేశవలు తరలివచ్చి మంటలను పూర్తిగా అదుపు చేసారు. దాదాపు రూ. 20వేల వరకు ఆస్థినష్టం సంభవించిందని పుంగనూరు అగ్నిమాపక అధికారి సుబ్బరాజు తెలిపారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## ఫారెస్ట్ భూములను అధికారులు కాపాడండి

గ్రామస్తులు గ్రామసభ బహిష్కరణ

చిల్లకూరు, జనవరి 1, ప్రభాతవార్త



చిల్లకూరు మండలంలోని మోమిడి గ్రామ సచివాలయం వద్ద మంగళవారం అధికారులు మోమిడి, వరగలి, గ్రామాల పరిధిలో ఉన్న ఫారెస్టు భూములు సర్వే నెంబర్ 692లో 1604 ఎకరాలకు సంబంధించి ఫారెస్టు భూములు సిలికా మైనింగ్ చేసుకునేందుకు కొందరు గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగింది. అయితే వరగలి, మోమిడి, మన్నెగుంట గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మైనింగ్ ఏర్పాటు చేయాలని అడ్డుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో కూడా ఫారెస్ట్ భూములు సంబంధించి గ్రామ సభను ఏర్పాటు చేయడం జరిగిందని చుట్టుపక్కల 10 గ్రామాల ప్రజలకి ఉపాధి అవకాశాలు ఆ భూమిలో ఉన్నందున గ్రామ సభను అడ్డుకోవడం జరిగిందన్నారు. మరలా ఇప్పుడు ఆయా గ్రామాల్లోని ప్రజలకు తెలియపరచకుండా గ్రామ సభ ఎలా ఏర్పాటు చేస్తారన్నారు. ఫారెస్టు భూముల్లో మైనింగ్ ఏర్పాటు చేస్తే వందల అడుగులు లోతులో ఇసుక తవ్వి తరలిస్తారని దాంతో లోతట్టు ప్రాంతాన్ని జలమయం అవుతాయన్నారు. అదే విధంగా త్రాగునీటి సమస్య కూడా ఎక్కువగా ఏర్పడుతుందన్నారు. ఈ ఫారెస్ట్ భూముల్లో సవక, జీడి మామిడి చెట్లు పంటలు వేసుకుని జీవనం సాగిస్తున్నామని రైతులు తెలియజేసారు. ఈ విషయాలను పై స్థాయి అధికారులు దృష్టికి తీసుకొనిపోవాలని వచ్చిన అధికారులకు గ్రామస్తులు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో డా. వివి సూరిసాయి, శివ, పారెస్ట్ అధికారులు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, వీఆర్వో ముని, పంచాయితీ సెక్రెటరీ పద్మజ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల వ్యవసాయాధికారిని సన్మానించిన విఎలు

చిట్టమూరు, జనవరి 2 ప్రభాతవార్త



చిట్టమూరు మండల వ్యవసాయాధికారి సుచేంద్రప్రసాద్‌ని మండలంలోని విఎఎలు మంగళవారం ఘనంగా సన్మానించి సత్కరించారు. నూతన సంవత్సరం సందర్భంగా మండల కేంద్రం చిట్టమూరులోని రైతు భరోసా కేంద్రంలో చిట్టమూరు విఎఎ సుధాకర్ ఆధ్వర్యంలో విఎఎలు అందరూ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి సుచేంద్రప్రసాద్ విఎఎలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ–క్రాప్‌ను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విఎఎలు సుధాకర్, సునంద, దివ్యజ్యోతి, కస్తూరయ్య, దినేష్, పెంచలరత్నం, షర్ఫుద్దిన్, కీర్తన, రేణుక ఉన్నారు.

## జగన్ తీరు మారకుంటే.. మార్చేస్తాం

– 22వ రోజుకు చేరుకున్న అంగన్‌వాడీల సమ్మె

కోట, జనవరి 2 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మనసు మార్చుకోకపోతే తామే మార్చేస్తామని, జీతాలు పెంపు బటన్ నొక్కకపోతే ఓటు బటన్ నొక్కుతామని అంగన్‌వాడీ కార్యకర్తలు నినదించారు. కోటలో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఎదుట కోట, వాకాడు, చిట్టమూరు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మె మంగళవారానికి 22వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన సమస్యలు చర్చించకుండా తుతుమంత్రంగా చర్చిస్తూ సమ్మె విరమించుకోవాలని మంత్రులు ప్రకటనలు చేయడం సరికాదన్నారు. సుప్రీం కోర్టు గైడ్‌లైన్స్ పాటించాలని, ఒక్కొక్క కార్యకర్తకు నెలకు రూ.26 వేలు జీతం ఇవ్వాలని కోరారు. రానున్న ఎన్నికల్లో తమ సత్తా ఏమిటో చూపిస్తామని చెప్పారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు ప్రమీలమ్మ, నాయకురాలు వైవి రమణమ్మ, సరోజనమ్మ, రేణుక, కోమల తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో తేలిన మృతదేహం

కోట, జనవరి 2 ప్రభాతవార్త

కోట మండలం చిట్టేడు గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం పశువులు తోలుకొని వెళ్లగా, ఆ గ్రామానికి సమీపంలోని చెరువులోకి దిగిన పశువులను బయటకు తోలేందుకు వెళ్లి కనిపించని విషయం తెలిసిందే. ఆ మేరకు అగ్నిమాపక సిబ్బంది సోమవారం చెరువంతా గాలించినా సుబ్రహ్మణ్యం ఆచూకీ లభించలేదు. మంగళవారం చెరువులో శవమై తేలియాడినట్లు అగ్నిమాపక అధికారి హరీష్ తెలిపారు. ఆ మేరకు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు అగ్నిమాపక అధికారి హరీష్ తెలిపారు.

## రామ్మోహన్‌రావుతో డాక్టర్ మస్తాన్ యాదవ్ భేటీ

వెంకటగిరి, జనవరి 2, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, మాజీ రాజ్యసభ సభ్యులు కంభంపాటి రామ్మోహన్‌రావు, టిడిపి నేత డాక్టర్ బోలిగల మస్తాన్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. రామ్మోహన రావును హైదరాబాదులోని ఆయన నివాస గృహంలో మస్తాన్ యాదవ్ కలిసి పుష్పగుచ్చాలు అందజేసారు. రామ్మోహన్ రావుతో పాటు అంశాలను మస్తాన్ యాదవ్ చర్చించారు. ని య ా జ క వ ర ్గ పార్టీపరిస్థితులపైరామ్మోహన్‌రావుకుమస్తాన్‌యాదవ్ వివరించారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

ఈవోపిఆర్‌డి శ్రీనివాసులు

బాలాయపల్లి, జనవరి 2, ప్రభాతవార్త



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేసునతన్న సంక్షేమ పథకా లను సద్వినియోగం చేసుకోవాలని ఈఓపిఆర్‌డి శ్రీనివాసులు కోరారు. మండలంలోని నిడిగల్లు గ్రామంలో వికసిత్ భారత సంకల్ప యాత్ర సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## 22వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె

వెంకటగిరి, జనవరి 2, ప్రభాతవార్త



డిమాండ్ల సాధనకు అంగన్‌వాడీ సిబ్బంది చేస్తున్న సమ్మె మంగళవారం నాటికి 22వ రోజుకు చేరింది. ప్రభుత్వం డిమాండ్లను పరిష్కరించే వరకు అంగన్‌వాడి సిబ్బంది సమ్మె విరమించాలని సిఐటియు జిల్లా సభ్యులు వడ్డేపల్లి చంగయ్య తెలిపారు. ప్రభుత్వ బెదిరింపులకు భయపడేది లేదని ఆయన హెచ్చరించారు. విధులకు హాజరుకామని ఇచ్చిన ఉత్తర్వులను అంగన్‌వాడి సిబ్బంది లెక్క చేయరని తెలిపారు. అంగన్‌వాడి సిబ్బంది డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలకు ముందస్తు చర్యలు

గూడూరు, జనవరి 2, ప్రభాతవార్త



పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్సై మనోజ్ కుమార్ గూడూరు మండల పరిధిలోని సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణం లో జరిగేందుకు ముందస్తు చర్యలుగా గూడూరు మండలంలోని పలు గ్రామాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగిందని గూడూరు రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం గూడూరు మండల పరిధిలోని వేములపాలెం రాములపాలెం గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను ఎస్ఐ మనోజ్ కుమార్ తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఏ పోలింగ్ కేంద్రాల వద్ద గొడవలు వంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడే అవకాశాలు ఉన్నాయా అనే వాటిపై పూర్తిగా పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

చిల్లకూరు, జనవరి 2, ప్రభాతవార్త



చిల్లకూరు మండలం తిక్కవరం గ్రామంలో జై భీమ్ సేవ సమితి ఆధ్వర్యంలో గార పోలయ్య (పీటర్) దాతృత్వంతో తిక్కవరం గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రెంజర్ల రాజేష్ చేతులు మీదుగా ఆవిష్కరించారు. రాజేష్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీ, బిసిలకు అన్ని వర్గాల వారికి రాసిన రాజ్యాంగం అందరికీ అన్ని కులాల మతాల వారికి వర్తిస్తుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాయకుడు డా. బాలకృష్ణ, తిక్కవరంగ్రామ సర్పంచి ఓడూరు సత్యనారాయణ రెడ్డి, తణుకు మాల గ్రామ సర్పంచి బొమ్మిల్ల తివిక్రమ్ భూపతి, బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి చిట్టేటి రమేష్, పల్లం వేణుగోపాల్, నేతాజీ హరి, దాసరి వెంకటేశ్వర్లు, మాజీ ఎస్సి, ఎస్టి అట్రాసిటీ సభ్యులు ఎన్‌వి రమణ, ఎస్సి, ఎస్టి అట్రాసిటి సభ్యులు, తిక్కవరం నాయకులు జగనటి మస్తానయ్య, నన్నం రామయ్య, కావలి శివప్రసాద్, బిక్కి భాస్కర్, బిక్కి వెంకటేశ్వర్లు, గారవిక్రమ్, అశోక్ పాల్గొన్నారు.

## గ్యాంగ్ రేప్ కేసులో నిందితుడు

రోడ్డు ప్రమాదంలో మృతి

తడ,డిసెంబర్ 2 ప్రభాతవార్త



2019లో సూళ్లూరు పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఒక గ్యాంగ్ రేప్ కేసులోని నలుగురు నిందితుల్లో ఒక యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. తడ మండలం రామాపురం వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బి. తమిళ సెల్వం (28) మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు సూళ్లూరుపేట వట్రపాళెంలోని నివస్తున్న తమిళ సెల్వం తమిళనాడులోని గుమ్మడిపూడికి మోటార్ సైకిల్‌పై వెళ్లి తిరిగి వస్తూ ఆదుపు తప్పి ప్రమాదానికి గురయ్యాడు. స్దానికులు వెల్లూరు ఆసుపత్రికి తరలించినప్పటికి అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు పోలీసులకు పిర్యాదు అందింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తమిళసెల్వంపై గతంలోను గ్యాంగ్ రేప్ కేసుతో పాటు తడ పోలీస్ స్టేషన్‌లో మరో మూడు దొంగతనాల కేసుల్లో నమోదైనట్లు తెలిసింది.

## చీరలు పంపిణీ

గూడూరు, జనవరి 2, ప్రభాతవార్త



గూడూరు పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ 2024 జనవరి 12వ తేది మన సంస్థ 4వ వార్షికోత్సవం సందర్భంగా జనవరి 2వ తేది నుంచి 12 తేది వరకు ప్రగతి వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని క్లబ్ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ వారోత్సవాలలో భాగంగా మంగళవారం గూడూరులోని బాలాజీ నగర్‌లోని ప్రగతి ఆఫీస్ నందు మన కుటుంబ సభ్యుడు అయిన వాకాటి రామ్మోహన్ రావు కుమారై జాహ్నవి పుట్టిన రోజు సందర్భంగా 50 మందికి చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ మయూరి శ్యామ్ యాదవ్ చేతుల మీదుగా బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు వేమారెడ్డి, సురేంద్ర నాథ్ రెడ్డి, శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, గ్రానైట్ ప్రభాకర్, ప్రభాకర్, వాచ్ షాప్ రాము, శివకుమార్ రెడ్డి, కోట వెంకటేశ్వర్లు, పెంచలయ్య, ప్రసాద్, డీన్ శ్రీహరి, రసూల్, నాగరాజు, కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి ప్రభంజనంగా మారాలి..రిషితారెడ్డి

శ్రీకాళహస్తి, జనవరి 2 ప్రభాతవార్త



అన్నపూర్ణగా ఖ్యాతిగడించిన రాష్ట్ర కీర్తికి మాయని మచ్చగా తయారైన వైసిపి మూకల ఆరాచక చర్యలతో రాష్ట్రంలో ఆడబిడ్డలకు రక్షణ లేకుండా జగన్‌రెడ్డి పాలనకు సమాధికట్టడానికి రాష్ట్రంలోని మహిళలు కంకరణబద్దులు కావాలని తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జలసుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జలరిషితారెడ్డి పిలుపునిచ్చారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం ద్వారా తెదేపా పార్టీ రాబోవు ఎన్నికల్లో విజయం సాధించి అధికారం చేపట్టిన తర్వాత అర్హులైన వారికి అందించబోయే విశిష్ట పథకాలను వివరించారు. మంగళవారం పురపాలక సంఘ పరిధిలోని 22వ వార్డు ఎన్టీఆర్‌నగర్‌లో పర్యటించి ప్రజలతో మమేకమయ్యారు. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రతి ఒక్క ఆంధ్రుడు సమిష్టిగా పోరాడి వైఎస్‌జగన్‌రెడ్డి దుష్టపాలనను రాష్ట్రం నుంచి తరిమికొట్టాలనానరు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరుసుబ్రమణ్యం, వార్డు నాయకులు పూలశేఖర్, చెంబేటిబాలయ్య, నున్నా అనూష, సులేమాన్, శివకుమార్, సుధాకర్, ప్రభ, రమేష్, తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జి.దశరధాచారి, వన్నెకులక్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్‌రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రేణుకాదేవి, తెలుగు మహిళా తిరుపతి పార్లమెంటు అధ్యక్షురాలు చక్రాల.ఉష, జిలానీబాష, పార్లమెంటుకోశాధికారి కంటా రమేష్, డా.ఉమేష్‌రావు, ఎంఎస్.రెడ్డి, ఇందిరాపవార్, రత్నమ్మ, దుర్గమ్మ, సిద్దులయ్య, రామచంద్రయ్య, సుబ్బయ్య, డివి.నారాయణ, సాయిప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## గాయపడ్డ కుటుంబానికి పవిత్రమ్మ సహాయం

శ్రీకాళహస్తి, జనవరి 2 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి పట్టణంలోని 15 వవార్డుకు చెందిన యాస్మిన్ అనే మహిళ ప్రమాదానికి గురై గాయపడింది. ఆమె కుటుంబాన్ని పోషించుకుంటుండేది. అయితే ఆమె ప్రమాదానికి గురి కావటంతో కుటుంబపోషణ ప్రశ్నార్థకంగా మారింది. వారి కుటుంబాన్ని ఆదుకొనుటకు పార్టీ తరపున బంకు అందిస్తామని వైకాపా నాయకురాలు పవిత్రమ్మ భరోసా ఇచ్చారు. అయితేమంగళవారం ఆమె ఆ కుటుంబానికి నిత్యావసర సరకులను అందజేసారు. ఆర్థిక పరిస్థితి బాగుపడే వరకు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో వైకాపా నాయకులు అస్లాం, సాగిరాబీ,షర్మిలా ఠాగూర్, చాన్‌బాషా, పఠాన్ ఫరీద్,ఫజల్ ఇస్మాయిల్,తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలకు ఆదుకోండి..

రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

శ్రీకాళహస్తి, జనవరి 2 ప్రభాతవార్త



మిచౌంగ్ తుఫాను ప్రభావం కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో మంగళవారం జిల్లా రైతు సంఘం కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫానుదాటికి భారీగా పంటలు, పంటభూములు, రహదారులు, ధ్వంసం అయ్యాయని తెలిపారు. తుఫాను దాటికి నష్టపోయిన ప్రతిరైతుకు ఎకరాకు రూ.30 వేలు చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు జరిగిన నష్టపరిహారాన్ని అంచనాలు వేయడంలో తీవ్ర అలసత్వం ప్రదర్శించిందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతు భరోసా కేంద్రాలు అలంకార ప్రాయంగా మారాయని రైతులు పంట కొనుగోలుకు నోచుకోక దళారీల బారి నుంచి గిట్టుబాటు ధర కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తిరుపతి యాజమాన్యాలపై చర్యలుతీసుకోకుండా కాలయాపన చేస్తున్న అధికారులు, పాలకులు ఎవరిపక్షం వహిస్తున్నారో అర్థమవుతుందని తెలిపారు. రైతులుఅప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పంటలు పండిస్తే ఐదు సంవత్సరాలుగా రైతులకు చెరకు బకాయిలు చెల్లించకపోతే ఈ ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం జిల్లాలోని చెరకు ఫ్యాక్టరీలను స్వాధీనం చేసుకుని రైతులకు రావాల్సిన బకాయిలు చెల్లించి ఫ్యాక్టరీలను తెరిపించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అసంపూర్తిగా అన్న ఎస్‌ఎస్ కెనాల్, తెలుగుగంగ కాలువ పనులు సత్వరం పూర్తిచేయాలని కోరారు. సమావేశంలో ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్ష్య కార్యదర్శులు దాసరి జనార్ధన్, హేమలత, జిల్లా కార్యవర్గ సభ్యులు రంగయ్య, అల్లెయ్య, బాలగురవయ్య, మునిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ ఢీకొని ఒకరు దుర్మరణం

చంద్రగిరి, జనవరి 2 ప్రభాతవార్త:

టిప్పర్ ఢీకొని ఒకరు దుర్మరణం పాలైన విచాకర దుర్ఘటన మంగళవారం చంద్రగిరి బైపాస్, పంజాబీ దాబా వద్ద చోటుచేసుకున్నది. పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు మీదుగా వెళుతున్న టిప్పర్ అతి వేగంతో ఓ వ్యక్తి ఢీకొనడంతో మృతుడి దేహం రెండు ముక్కలై హృదయవిధారకరంగా మారింది. మృతుడు కొత్త శానంబట్లకు చెందిన ఏ.కేశవులు రెడ్డి కుమారుడు జన్నాధం రెడ్డిగా గుర్తించారు. సిఐ రాజశేఖర్ సంఘటనా స్థలికి చేరుకుని కేసు దర్యాప్తు చేపట్టారు.

## ఇంటింటి అయోధ్య అంక్షితలు

గూడూరు,జనవరి 2, ప్రభాతవార్త

గూడూరు రెండోవ పట్టణంలోని నర్సింగరావుపేటలో మంగళవారం బిజెపి అర్బన్ మండలాధ్యక్షులు బాలకృష్ణనాయుడు ఆధ్వర్యంలో అయోధ్యలో ఈ నెల 22 న జరగనున్న శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలు ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామ్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాని లైవ్ ద్వార ప్రజలు వీక్షించ వచ్చుని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కోటీశ్వరావు, శ్యామ్ సుందర్,రాజు,సాయి ,నరసింహులు, హైమవతి, సుమతి, రమాదేవి, ప్రమీల, రెడ్డమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## చిత్ర లేఖన పోటీలు వరగలి విద్యార్ధులు ప్రతిభ

గూడూరు,జనవరి 2 ప్రభాతవార్త

నెల్లూరులోని టౌన్ హాల్‌లో ఆమీర్ ఆర్ట్ ఆకాడమీ వారు విద్యార్ధులు, సృజనాత్మక అంశంపై జాతీయ స్దాయిలో నిర్వహించిన పోటీల్లో చిల్లకూరు మండలం వరగలి విద్యార్ధులు తమ ప్రతిభను కనపరిచారు. విజేతలకు ఉత్తమ ప్రశంస పత్రాలను బంగార పతకాలను అందుకున్నారు.

## రంగాపురం గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ

పాలసముద్రం, జనవరి 2 ప్రభాతవార్త:

మండలంలోని ఆముదాల పంచాయతీ రంగాపురం గ్రామంలో మంగళవారం తెలుగుదేశం మండల ప్రధాన కార్యదర్శి శేఖర్‌రాజు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భవిష్యత్తుకు గ్యారెంటీ, బాబు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు ఇంటింటికి వెళ్ళి చంద్రబాబునాయుడు అమలు చేయడానికి సిద్ధమైన పథకాలను ప్రజలకు వివరించారు. తల్లికి వందనం పేరిట ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఏడాదికి రూ.15,000 ఇస్తారని, ఆడబిడ్డ నిధి నుండి 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళలకు రూ.15,000, దీపం పథకం పేరిట ప్రతి ఇంటికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లు, ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు ఆర్థిక సహాయం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితరాలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు ఆరుళ్‌నాధన్, సుబ్రమణ్యంనాయుడు, హేమాద్రి, భక్తవత్సలంనాయుడు, భాస్కర్‌నాయుడు, దామోదరం, బాలనాయుడు, సుబ్రమణ్యం మండడి, సుధాకర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పక్కాగా రేషన్ పంపిణీ

జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు

యాదమరి, జనవరి 2 ప్రభాతవార్త:



నిత్యవరసర ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేసే రేషన్ పరుకులను పక్కాగా ఇంటింటికి పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు ఆదేశించారు. యాదమరి మండ లం మాదిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవా రం ఇంటింటికి రేషన్ కార్యక్రమంను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జెసి కార్డుదారులతో సరుకుల నాణ్యతపై ఆరా తీశారు. ప్రభుత్వం ఇస్తున్న సరుకులు సరిపోతున్నాయా! అని అడిగి తెలుసుకొన్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యంను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. ఎండియు వాహనాల ద్వారా సరుకుల పంపిణీకి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తహసిల్దారు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు హనుమంతనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 9న మాజీ సిఎం చంద్రబాబు వెంకటగిరి రాక

మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి, జనవరి 1, ప్రభాతవార్త

ఈ నెల తొమ్మిదో తేది మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడు వెంకటగిరి వస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. పట్టణంలో ఈ నెల 9వ తేది మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఉన్నందున హెలిప్యాడ్, బహిరంగ సభ ప్రాంతములను వెంకటగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి కురుగొండ్ల రామకృష్ణ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి అవ్వారు సత్యనారాయణ, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సిసి నాయుడు, రాష్ట్ర సాధికార సమితి సభ్యులు తాండవ చంద్రారెడ్డి, నియోజకవర్గ టిఎన్‌టిఎస్‌సి అధ్యక్షులు మంకు ఆనంద్, పార్లమెంట్ ఎస్టి ప్రధాన కార్యదర్శి చిట్టెపు వెంకట చలపతి, నియోజకవర్గ ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు మోమిడి నరసింహులు, పట్టణ బిసి సెల్ నాయకులు చల్లా గంగరాజు ,టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు సుకుమార్, నాని, తేజ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ ప్రభుత్వాన్ని మరొకసారి ఆశీర్వదించండి..!

తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

రామచంద్రాపురం, జనవరి 2 ప్రభాతవార్త:




జగన్న సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని తుడా చైర్మన్, ఎంఎల్ఏ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో వృద్దులకు పెంచిన పించన్ల మొత్తాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రూ.200/-లు వున్న పించన్లను క్రమంగా రూ.3 వేలకు పెంచిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ఎంఎల్ఏ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చంద్రగిరి నియోజకవర్గ ప్రజలను సొంత కుటుంబ సభ్యుల్లా భావించి ఆదుకుంటున్నట్లు తెలిపారు. తండ్రి బాటలో తానూ నడచి మంచి పేరు తీసుకువస్తాననీ, 2024 ఎన్నికలలో ఎంఎల్ఏగా తనకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిఓసి ఢిల్లీరాణీ భానుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి లావణ్య చంద్రబాబు, సింగిల్‌విండో అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాసులు, తహశీల్దార్ చిన్న వెంకటేశ్వర్లు, డివిజనల్ కన్వీర్లు వెంకటరెడ్డి, బాబు యాదవ్, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలందించడానికే జగనన్న ఆరోగ్య సురక్ష

ఈఓపిఆర్‌డి దేవిక

రామచంద్రాపురం, జనవరి 2 ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడానికే ప్రభుత్వం ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర వ్వహిస్తున్న ఈఓపిఆర్‌డి దేవిక అన్నారు. మంగళవారం నెత్తకుప్పం జడ్పీ హై స్కూల్లో 2వ విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పూర్ణ, డాక్టర్ మధులిక, డాక్టర్ సాయిశ్వేత, డాక్టర్ బాలాజీ, సూపర్ వైజర్ సుబ్బలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పరికరాల వితరణ

నగరి, జనవరి 2 ప్రభాతవార్త:



ఇటీవల నిర్వహించిన జోనల్ క్రీడల్లో మండలంలోని నాగరాజకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అన్ని క్రీడల్లోను రాణించి పాఠశాలను మొదటి స్థానంలో నిలపడంతో ఉపాధ్యాయులు, విద్యార్థుల క్రీడాభివృద్ధికి అండగా నిలవదలచుకున్నారు. తమవంతు సహకారం అందించడానికి ముందుకు వచ్చారు. విరాళాల అందించి రూ.25 వేలు పోగు చేశారు. అవసరమైన క్రీడా సామగ్రిని కొనుగోలు చేసి మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావే శంలో విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్‌రాం, పురుషోత్తమాచారి, పీడీ చెన్నకేశవరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న బంగారు చైను అందజేత

నగరి, జనవరి 2 ప్రభాతవార్త:



పోగొట్టుకున్న 2 సవర్ల బంగారు చైనును పోలీసులు వెతికి బాధితురాలికి అందించిన సంఘటన నగరిలో చోటు చేసుకుంది. సీఐ సురేష్ తెలిపిన వివరాల మేరకు తమిళనాడు సరిహద్దు పూనిమాంగాడుకు చెందిన శక్తివేల్ భార్య అన్నరసి గత నెల డిసెంబర్ 31 తేదీ నగరి పట్టణంలో శ్రీనివాస థియేటర్ వద్ద 2 సవర్ల బంగారు చైను పోగొట్టుకుంది. దీంతో ఆమె పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. సీసీ కెమెరాల ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు అన్నరసి పోగొట్టుకున్న రూ.13 వేలు విలువగల బంగారు చైనును కనిపెట్టారు. మంగళవారం బాధితురాలిని పోలీస్‌స్టేషన్‌కు రప్పించి చైనును అప్పగించారు.

## అయ్యప్ప ఆలయంలో ఉత్తరానక్షత్ర పూజలు

నగరి, జనవరి 2 ప్రభాతవార్త:



పట్టణ పరిధి బైపాస్ కూడలి సమీపం గల శ్రీ ధర్మశాస్తా అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళవారం అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రమైన ఉత్తరా నక్షత్ర పూజలు వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప పాటల భజనలు, అర్చన మంత్రాలను అధిక సంఖ్యలో అయ్యప్ప భక్తులు ఉచ్చరిస్తూ భజనలు చేయడంతో ఆలయ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు సహపంక్తి భోజనం పెట్టారు. భక్తులు మాధురి, దిలీప్‌కుమార్ ఉభయదారులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి మురళి,భక్తులుకన్నప్ప,మునస్వామి,రమేష్‌బాబు, దుర్గాప్రకాష్ స్వామి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి: ఇద్దరికి గాయాలు

మద్యం సేవిస్తూ కారు నడిపిన డ్రైవర్


శ్రీకాళహస్తిరూరల్,జనవరి 2 ప్రభాతవార్త



శ్రీకాళహస్తినియోజకవర్గంలోని ఏర్పేడు కు సమీపంలోని చింతపాళెం అటవీ చెక్ పోస్టు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా ఇద్దరు గాయపడి ఆసుపత్రి పాలయ్యారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.వెంకటగిరి నుంచి తిరుపతి వెళుతున్న ఇన్నోవా వాహనంను డ్రైవర్ సుధాకర్‌రెడ్డి మద్యం సేవిస్తూ వాహనం నడుపుతున్నట్లు చెబుతున్నారు. అయితే వాహనం అదుపుతప్పి చెక్ పోస్టు బారికేడ్లను ఢీకొట్టారు. దాంతో రోడ్డు పక్కనే బతుకు జీవనం కోసం నడుపుకుంటున్న టీ దుకాణంలోకి దూసుకుపోయింది. అక్కడ టీసేవిస్తున్న చింతలపాళెంకు చెందిన మురళీనాయుడు(50)పై వాహనం దూసుకుపోగా ఆతను అక్కడికక్కడే మృతి చెందారు.అదే గ్రామానికి చెందిన కొల్లేటి హరి (55), చెక్‌పోస్టులో విధి నిర్వహిస్తున్న అటవీ శాఖకు చెందిన మహిళా ఉద్యోగిని హేమావతి(41) తీవ్రంగా గాయపడ్డారు. దాంతో వాహనం ద్వారా గాయపడిన వారిని తిరుపతిలోని ఆసుపత్రికి తరలించారు.డ్రైవర్‌ను అదుపులో తీసుకొని ఏర్పేడు పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

## శివరాత్రిలో స్థానిక కోలాట బృందాలకు అవకాశం కల్పించండి

శ్రీకాళహస్తి,జనవరి 2 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలలో స్థానిక కోలాటాల బృందాలకు అవకాశం కల్పించా లని మంగళవారం ఆల్‌ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీ తరపున ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుకు వినతి పత్రం అందించారు.ఆలయంలో మహాశివ రాత్రి ఉగాది సందర్భంగా స్థానిక సంప్రదా య కళలు, కళాకారులకు అవకాశం కల్పిస్తున్నారు.అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో 'పలుకుబడికి' ఉత్తరాలకు అవకాశం కల్పిస్తున్నారని ప్రతిభకు స్థానిక కళాకారులకు అవకాశం ఇవ్వటం లేదని బాధితులు చైర్మెన్‌కు వివరించారు. స్థానిక కళాకారుల బృందాలు కోలాటాలు,చెక్కభజనలు, తాళం, భజన,కీలు బొమ్మలు గిరిగు డాన్స్ శివకోటి,గిరిజన నృత్య ప్రదర్శనలు శంకు, నాదం ప్రదర్శనలు అవకాశం కల్పించాలని కోరారు.కళాకారులకు ఉచిత రవాణ,వసతి గృహాలు కల్పించాలని అలాగే పారితోషికం ఖరారు చేయాలని కోరారు. ఈమేరకు జిల్లా కార్యదర్శి తాలేటి రామచంద్రయ్య, ధారాల వెంకటయ్య, వెంకటేశు,కొండయ్య, పోలయ్య, శేషయ్య, మనోహర్,నరసమ్మ, పద్మమ్మ, లక్ష్మమ్మ,వెంకటమ్మ,పోలమ్మ, వెంకటేశ్వర్లు, పెంచులయ్య,నాగమణి,రవణమ్మలు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మహిళ మృతి

నారాయణవనం, జనవరి 2 ప్రభాతవార్త :



మండలకేంద్రంలోని నారాయణవనం బిసికాలనీకి చెందిన శంకరయ్య సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విషయం విధితమే. మంగళవారం తెల్లవారుజామున తిరుపతి రూయాలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతి చెందిన శంకరమ్మ సోమవారం రాత్రి స్థానిక కళింమిట్ట సమీపంలోని అరుణానది వద్ద కనికలమ్మ అమ్మవారిని దర్శనం చేసకొని తిరుగు ప్రయాణంలో కైలాసకోన నుంచి వడమాలపేట మండల కాయం ఎస్సీ కాలనీకి చెందిన యువకుడు మోటారుసైకిల్‌లో అతి వేగంగా వచ్చి ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. స్థానిక ఎస్ఐ పరమేశ్ నాయక్ కేసు నమోదు చేసి నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## 22వ రోజుకు చేరిన అంగన్‌వాడీల రిలే నిరాహారదీక్ష

నారాయణవనం, జనవరి 2 ప్రభాతవార్త :



అంగన్‌వాడీ కార్యకర్తలు గత 22రోజులుగా స్థానిక తహశీల్దారు కార్యాలయం న్యాయమైన కోర్కెల సాధనం కోసం చేపడుతున్న రిలే నిరాహారదీక్ష చేపడుతున్నారు. మంగళవారం ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు మౌనదీక్ష చేపట్టారు. న్యాయమైన కోర్కెల కోసం తాము చేపడుతున్న ఆందోళనకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమన్నారు. దీని వల్ల అంగన్‌వాడీ సిబ్బందితో పాటు గర్భవతులు, పిల్లలు నష్టపోతున్నట్టు గుర్తు చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వారికి న్యాయం చేయాలని కోరారు.

## బ్యానర్ చింపివేతపై టిడిపిలో ముదరుతున్న వివాదం..!

నారాయణవన ం, జనవరి 2 ప్రభాతవార్త :



నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని మండలంలోని కొండలచెరువు గ్రామానికి చెందిన కొంతమంది తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు పుత్తూరు-చెన్నై జాతీయ రహదారిపై సోమవారం ఉదయం బ్యానర్‌ను ఏర్పాటు చేశారు. ఈ బ్యానర్‌లో తన ఫోటో లేదంటూ అదే గ్రామానికి చెందిన రేషన్ డీలర్ బికె పళణిరెడ్డి అతని అనుచరులు అదే రోజు రాత్రి జనం లేని సమయంలో చింపివేశారని ఆ గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బంగారి ఆరోపించారు. ఇప్పటికే పళణిరెడ్డి గత ఎంపిటిసి ఎన్నికల్లో వైకాపా నేతల వద్ద డబ్బులు తీసుకొని నామిషేన్ పత్రాన్ని ఉపసంహరుఇంచుకోవడం జరిగిందన్నారు. అప్పటి నుంచి పళణిరెడ్డి పార్టీకి దూరంగా వున్నారని గుర్తు చేశారు. పార్టీకి సంబందం లేనప్పుడు బ్యానర్‌లో ఫోటో పెట్టాలని డిమాండ్ చేయడం, మీ అంతు చూస్తామని బెదిరించడంతో ఎలా ఫోటో పెడతామని మండిపడ్డారు. ఇలాంటి వ్యక్తిపై పార్టీ పరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే పార్టీకే నష్టం తప్పదని హెచ్చరించారు.

## 'జగనన్న ఆరోగ్య సురక్ష' ప్రజల ఆరోగ్యానికి శ్రీరామ రక్ష

-సి.మల్లవరం గ్రామ సర్పంచ్ మొక్కల భారతి

తిరుపతిరూరల్, జనవరి 02 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రజల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'జగనన్న ఆరోగ్య సురక్ష' రాష్ట్ర ప్రజా ఆరోగ్యానికి శ్రీరామ రక్ష' అని తిరుపతిరూరల్ మండలం సి.మల్లవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ మొక్కల భారతి అన్నారు. 'జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత శిభిరాన్ని మంగళవారం తిరుపతిరూరల్ సి.మల్లవరం గ్రామ పంచాయతీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దటానికి ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహాన్‌రెడ్డి 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయని విధంగా ప్రజల ఆరోగ్యమే పరమావధిగా రాష్ట్ర సర్కార్ రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్షను ఆరు నెలలు పాటు ఆరోగ్య శిభిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష మొదటివిడత సమర్థవంతంగా అమలు జరిగిందని, ప్రజల దగ్గరికి వెళ్ళి పరీక్షలు నిర్వహించి, చికిత్స, మందులు అందించినట్లు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండో దశలో అసంక్రమిత వ్యాధులైన బి.పి, షుగర్ తదితర దీర్ఘకాలిక వ్యాధులు గుర్తించి, మందులు పంఫిణి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నేత మొక్కల తిమ్మారెడ్డి, ఉప సర్పంచ్ సెహనా భేగం, పంచాయతీ కార్యధర్శి దుష్యంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలో రచ్చ రచ్చ

రేణిగుంట, జనవరి 2 ప్రభాతవార్త:



రేణిగుంట మెయిన్ సచివాలయ ప్రాంగణంలో పంచాయతీ సర్పంచ్ నాగేషం అధ్యక్షతన మంగళవారం జరిగిన గ్రామసభ రచ్చ రచ్చగా జరిగింది. ప్రారంభమైన కొంతసేపు సభ సజావుగా సాగింది. రేణిగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి.ఆర్.రావణాన్, సీపీఎం నేత సీనియర్ నేత ఓ.వి.రమణ, ఎంపీటీసీ రాజేశ్వరి, నాయకులు హరినాథ్, సెల్వరాజ్ తదితరులు మంచినీరు, వీధి లైట్లు, పారిశుధ్యం తదితర సమస్యలను సభ దృష్టికి తేవడంతో సభలో గందరగోళ పరిస్థితి నెలకొంది. సర్పంచ్ నాగేషం, ఏవో హరిబాబు, పంచాయతీ కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి, వార్డు మెంబర్లు రసూల్, తదితరులు చాకచక్యంగా వ్యవహరించి పరిస్థితి శృతినించకుండా చేశారు. సభ ముగిసిన తరువాత పలువురు సర్పంచ్‌ని, కార్యదర్శిని కార్యాలయంలో నిలదీశారు. ఏవో హరిబాబు పంచాయతీ సిబ్బందితో చర్చించి వెంటనే సమస్యలను పరిష్కరించాల్సిందిగా ఆదేశించడంతో అందరూ శాంతించారు. విధుల నుంచి తొలగించిన ఓ వలంటీరు సమస్య చిలికి చిలికి గాలివానగా మారనున్న నేపథ్యంలో ఏవో, సర్పంచ్, కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి, ఈవోపీఆర్‌డీ రత్నమ్మ, వైస్ ఎంపీపీ సుజాత, వార్డు మెంబర్లు మహ్మద్ రసూల్, ఎంజీ రెడ్డి, రమణ,తదితరులు సర్ది చెప్పారు.

## మాటతప్పని జగనన్నను అవ్వాతాతలు ఆధరించాలి..!

పండుగ వాతావరణంలో రూ.3 వేలు పింఛన్ల పంపిణీ

తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి


చంద్రగిరి, జనవరి 2 ప్రభాతవార్త:



మాటతప్పని మడమ తిప్పని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని అవ్వాతాతలు ఆధరించాలని తుడా చైర్మన్, ఎంఎల్ఏ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కోరారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆయన పండుగ వాతావరణంలో పించన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 ఏళ్ళలో అంచెలంచెలుగా అవ్వాతాతల పించన్లను రూ.3 వేలకు పెంచుతానన్న జగనన్న తన మాటను నిలుపుకున్నట్లు గుర్తు చేశారు. మండలంలో 8499 మంది లబ్దిదారులకు రూ.3 వేలకు పించన్ పెంచడం జరిగిందన్నారు. అదేవిధంగా కొత్తగా అర్హులైన 102 మందికి పించన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. 2024 ఎన్నికలలో ప్రజలందరూ మరొక్కసారి జగనన్నను ముఖ్యమంత్రిగా ఆధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మావిళిరెడ్డిగారి హేమేంద్రకుమార్ రెడ్డి, సర్పంచ్ ముద్దికుప్పం రూపరామమూర్తి, జడ్పీటిసి చిల్లకూరి యుగంధర్ రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి, మండల కోఆప్షన్ ఔరంగజేబు, ఎంపిడిఓ బాలాజీ నాయక్, తహశీల్దార్ శిరీషా, సింగిల్‌విండో చైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి, ఎంపిటిసిలు రాజులగారి సుజాత, బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, మాదవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుధ్ఘాతంతో ఆవు మృతి

చంద్రగిరి, జనవరి 2 ప్రభాతవార్త:



విద్యుధ్ఘాతంతో పాడి (గర్భస్థ పాడి ఆవు) మృతి చెందిన విచారకర ఘటన గంగుడుపల్లిలో మంగళవారం చోటుచేసుకున్నది. పాడిరైతు బోడ్రెడ్డిగారి విజయ్‌కుమార్ రెడ్డి తన వ్యవసాయ పొలం వద్ద ఇతరుల అవసరార్థం కొంత సమయం విద్యుత్ సరఫరాకు అంగీకరించారు. దీంతో విద్యుత్ వైరును తమ పొలం వద్దకు నేలపై లాక్కుని వెళ్ళిన రైతు మోటర్ ఆన్ చేసుకున్నారు. ఈ క్రమంలో గడ్డి మేస్తున్న పాడి ఆవు గడ్డితో పాటు నేలపై పడివున్న విద్యుత్ తీగను నోటితో తుంచడంతో షాక్‌కు గురై మృతి చెందినది. దీంతో రైతు కన్నీటిపర్యంతమయ్యారు. దీనిపై సమాచారం అందుకున్న సచివాలయ పశువైద్యుడు డాక్టర్ భరత్ పాడిఆవుకు పోస్టుమార్టం నిర్వహించి, ఆవు గర్భంలోని లేగదూడను వెలికితీశారు. అయితే దూడ సైతం మృతి చెందడంతో చూపరుల హృదయం కలచివేసిది. ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం అందించి పాడి రైతును ఆదుకోవాల్సి వున్నది.

# ఆలయాన్ని అప్రతిష్టపాల్జేయటం తప్ప! అభివృద్ధి కనబడదా సుధీరన్నా!

## ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు



శ్రీకాళహస్తి,జనవరి 2 ప్రభాతవార్త : నిత్యం శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని అప్రతిష్టపాల్జేయటం తప్పా అభివృద్ధి కనబడదా? సుధీరన్నా అని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రశ్నించారు. మంగళవారం ఆయన అధికారులతో కలసి సమావేశం హాలులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన తెలుగుదేశం నాయకుడు నిబంధనలను అతిక్రమించి ఆలయం లోపల సెల్‌పోన్‌తో ప్రవేశించారని, అందుకు సహకరించిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆలయంలో పురాతన కాలం నాటి కట్టడాలను తొలగించలేదన్నారు. 1956లో పోటుకు అనుబంధంగా ఏర్పాటు చేసుకున్న స్టోర్స్ రూం శిథిలావస్థకు చేరుకోవటంతో దాన్ని తొలగించి ఆశీర్వదమండపాన్ని నిర్మిస్తున్నామని వివరించారు. తెలుగుదేశం నాయకుడు వాస్తవాల్ని మభ్యపెట్టి వక్రీకరించి దేవస్థానంను అభాసుపాల్జేయటం తగదన్నారు. రెండేళ్ళ క్రితమే ఇక్కడ మండపం నిర్మించాలని ధర్మకర్తల మండలిలో తీర్మానం చేసామన్నారు. ధర్మకర్తల మండలి స్థానిక శాసనసభ్యుడు ఆలయ ప్రతిష్టను ఇనుమడింపజే యటానికి ప్రయత్నిస్తే తెలుగుదేశం నాయకుడు అడుగడుగునా అప్రతిష్టపాల్జేయటానికి ప్రయత్నించటం జనం గమనిస్తున్నారని ధ్వజమెత్తారు. బొజ్జల సుధీర్‌రెడ్డి స్వగ్రామంలోని నీలకంఠేశ్వరస్వామి ఆలయాన్ని ఆధునీకరించి కుంభాభిషేకానికి సిద్ధం చేసామన్నారు. స్వామి డిపాజిట్లు 236కోట్ల పెరిగిందంటే ఇక్కడ భక్తులకు కల్పిస్తున్న సదుపాయాలు, ఆలయాధికారులు సిబ్బంది చూపుతున్న శ్రద్ధయే అని సుధీర్‌రెడ్డికి తెలియకపోవటం శోచనీయం అన్నారు. ఆలయ ప్రధానర్చకులు సంబంధం గురుకుల్,పౌరోహితుడు అర్ధగిరి స్వామి మాట్లాడుతూ ఆలయం లోపల ఆగమశాస్త్రానికి విరుద్ధంగా ఎలాంటి పనులు చేపట్టలేదని స్పష్టం చేసారు. ఈ సమావేశంలో బోర్డు సభ్యురాలు సుమతి,డెప్యూటి ఇఓ వెంకటసుబ్బయ్య, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఎఇఓలు ధనపాల్,ఆలయ ప్రధానార్చకులు సంబంధం, కరుణాకర్ గురుకుల్స్, వేదపండితులు అర్ధగిరి, మారుతీశర్మ,ప్రభాకర్ శర్మ, ఇంజనీరింగ్ అధికారులు శివకిషోర్, ప్రతాప్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు నాణ్యమైన వైద్యం

**- డిప్యూటీ సిఎం నారాయణస్వామి**



ఎస్ఆర్‌పురం, జనవరి 2 ప్రభాతవార్త : జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించడానికి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పూనుకొన్నారని డిప్యూటీ సిఎం నారాయణస్వామి అన్నారు. ముద్దికుప్పం గ్రామ పంచాయతీలో మంగళవారం డిప్యూటీ సిఎం నారాయణస్వామి రెండవ విడత జగననన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొని కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్ళి రోగులను గుర్తించి వారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. షుగర్, గుండె వ్యాధులకు సంబంధించిన రోగులకు సైతం ఉచితంగా వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ పార్వతమ్మ, జగనన్న ఆరోగ్య సురక్ష నోడల్ ఆఫీసర్ డాక్టర్ రవిరాజు, ఎస్ఆర్‌పురం పిహెచ్‌సి డాక్టర్లు గిరి, డాక్టర్ సందీప్‌రాజ్, కార్యదర్శి కోదండరామిరెడ్డి, జడ్పీటిసీ ప్రసాద్‌రెడ్డి, వైకాపా నాయకులు జనార్ధన్, కుప్పయ్య, డివి డిల్లెయ్య, హరిరెడ్డి, సూరిరెడ్డి, దిలీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు బహిరంగ సభను విజయవంతం చేయండి

**టిడిపి జిల్లా అధ్యక్షులు నరసింహయాదవ్**



వెంకటగిరి, జనవరి 2 ప్రభాతవార్త:ఈ నెల తొమ్మిదో తేది టిడిపి జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబు నాయుడు నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని టిడిపి తిరుపతి జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్ కోరారు. చంద్రబాబు నాయుడు నిర్వహించే బహిరంగ సభ హెలికాప్టర్ ప్రదేశాలను టిడిపి నియోజకవర్గం ఇన్చార్జిలు పరిశీలించారు. వైసిపి ప్రభుత్వాన్ని పారగాలెందుకు మాజీ సిఎం చంద్రబాబు నాయుడు విస్తృతంగా పర్యటించి సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 9వ తేది ఉదయం 11.30 గంటలకు చంద్రబాబు నాయుడు వెంకటగిరి వస్తున్నట్లు తెలిపారు. నాలుగున్నర సంవత్సరాల వైసిపి పాలనలో అవినీతి తప్ప అభివృద్ధి లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ లక్ష మందితో చంద్రబాబు నాయుడు బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తిరుపతి పార్లమెంటులోని అన్ని నియోజకవర్గాలు కలిపి వెంకటగిరిలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చంద్రబాబు నాయుడు బహిరంగ సభ ఏర్పాటు పై చర్చిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పరసరత్నం మాజీ ఎమ్మెల్యేలు పాశం సునీల్ కుమార్, నెలవల సుబ్రమణ్యం, నాయకులు జన్మి రమణయ్య, సిసి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పిఎస్ఎల్వీ-సి58 విజయంపై ఇస్రోచైర్మేన్‌ను అభినందించిన శ్రీసిటీ ఎండీ



సత్యవేడు, జనవరి 2, ప్రభాతవార్త: సోమవారం పిఎస్ఎల్వీ-సి58 రాకెట్ ప్రయోగం విజయ వంతమైన అనంతరం ఇస్రోచైర్మేన్ డాక్టర్ ఎస్ సోమనాథ్, షార్ డైరెక్టర్ ఏ రాజరాజన్, షార్ శాస్త్రవేత్తలు, ఉద్యోగులకు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈఅద్భుత ఘట్టాన్ని షార్‌మిషన్ కంట్రోల్ సెంటర్‌లో కూర్చోని వీక్షించిన ఆయన, అంతరిక్ష సాంకేతికతలో అగ్రగామిగా భారతదేశం స్థానాన్ని సుస్థిరం చేస్తూ, ఈవిజయాన్ని అందించిన ఇస్రోబృందం కృషి, అంకిత భావాన్ని కొనియాడారు.

## తెరచుకోని అంగన్‌వాడీ కేంద్రాలు -రాని చిన్నారులు



తొట్టంబేడు, జనవరి 2 ప్రభాతవార్త: గత 22రోజులుగా అంగన్‌వాడీలు చేస్తున్న దీక్షలు కారణంగా అంగన్‌వాడీ కార్యాలయాలు మూతపడ్డాయి. దీంతో గర్భిణీస్త్రీలు, బాలింతలు, చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో వీరికి పౌష్టికాహారం అందించే అంగన్‌వాడీలు చేస్తున్న దీక్ష కారణంగా శ్రీకాళహస్తి, తొట్టంబేడు ప్రాజెక్టులోని అంగన్‌వాడీ కేంద్రాలు మూతపడ్డాయి. ప్రభుత్వం సచివాలయ సిబ్బంది ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహించాలని ఆదేశించింది. దీంతో సచివాలయ సిబ్బంది అంగన్‌వాడీ కేంద్రాలు తాళాలు తెరచి ఉంచినా చిన్నారులు ఎవ్వరు హాజరు కావడం లేదు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏఒక్క రికార్డులు, పుస్తకాలు, పౌష్టికాహారం, గ్యాస్ సిలిండర్లు లేవు. ఇక సచివాలయ సిబ్బంది మాత్రం అంగన్‌వాడీల్లో ఖాళీగా కూర్చుని ఉండడం కనిపిస్తోంది. మరికొన్ని కేంద్రాలు అసలు తాళాలు వేసి ఉన్నాయి. శ్రీకాళహస్తి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో తొట్టంబేడు మండలంలో మొత్తం 80 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా వీటిలో మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలు 61, మినీ అంగన్‌వాడీ కేంద్రాలు 19, మున్సిపల్ పరిధిలో మొత్తం 42 ఉండగా వీటిలో మెయిన్ 35, మినీ అంగన్‌వాడీ కేంద్రాలు 7 ఉన్నాయి. రూరల్ పరిధిలో మొత్తం 86 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా వీటిలో 69 ప్రధాన కేంద్రాలు, 17 మెయిన్ కేంద్రాలు ఉన్నాయి. అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు మూతపడడంతో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు ఇబ్బందులు పడుతున్నారు.

## జగన్ హాయంలో పేదలకు పూర్తిగా సంక్షేమం

**తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**



తిరుచానూరు,జనవరి 2 ప్రభాతవార్త: దేశంలోని ఆదర్శ వంతమైన పాలన ఆంధ్రప్రదేశ్‌లో అమలు అవుతోందని తుడా చైర్మెన్, చంద్రగిరి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. తిరుచానూరులోని హైస్కూల్‌లో జరిగిన వైఎస్ఆర్ పింఛన్ల కానుక ఉత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా మంజూరైన పించన్లదారులకు పత్రాలను అందచేశారు. సీఎం సందేశాన్ని చదివి వినిపించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతో నూటికి నూరు శాతం అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. 2024లో ఎన్నికల్లో సీఎం జగన్‌కు ప్రజల తప్పకుండా ఆశీర్వదిస్తారని దీమా వ్యక్తం చేశారు. మూడు వేల పింఛన్లు పంపణి కార్యక్రమం ఒ పండుగలా జరిగింది .సీఎం సూర్పితో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. తిరుపతి రూరల్ మండలంలోని 37 గ్రామ సచివాలయాల పరిధిలో 15,924 మంది లబ్ధిదారులకు పెరిగిన పింఛన్ 3 వేలతో రూ 4కోట్ల 72 లక్షల 26 వేలు పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి, ఎంపిపి యశోద, ఎంపిటిసి శేఖర్, శేఖర్, నరేష్ రెడ్డి, చంద్రశేఖర్, అజాద్, మునేంద్రలు పాల్గొన్నారు.

## బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్టను పండుగలా జరుపుకోండి



చిత్తూరురూరల్, జనవరి 2 ప్రభాతవార్త: అయోధ్య రామమందిరం గర్భగుడిలో ఈనెల 22వ తేది నిర్వహించు బాలరాముని నూతన విగ్రహ ప్రాణ ప్రతిష్టను ప్రతి ఒక్కరు పండుగలా జరుపుకోవాలని భాజపా సీనియరు నాయకులు, శ్రీరామసేవకులు చిట్టిబాబు కొల్లా పేర్కొన్నారు. అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ పంపించిన అక్షింతలను ఈ నెల 5వ తేదివరకు విశ్వహిందూ పరిషత్ ఆద్వర్య ంలో ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే విగ్రహ ప్రాణ ప్రతిష్ట ప్రత్యక్ష ప్రసారాన్ని టీవిల ద్వారా కుటుంసభ్యులందరితో కలసి వీక్షించి హారతి ఇచ్చి పంపిణీ చేసిన అక్షింతలతో ఇంటిపెద్దలచేతుల మీదుగా ఆశీర్వాదం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామసేవకులు చిట్టిబాబుతో పాటు విహెచ్‌పి హరినాథ్, కార్తీక్, సునీల్, శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో రాంకుమార్‌రెడ్డి



శ్రీకాళహస్తి,జనవరి 2 ప్రభాతవార్త : తిరుపతి జిల్లా వైకాపా పార్టీ నాయకుడు, వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకు న్నారు. మంగళవారం వారు రాగా దక్షిణ గోపురం వద్ద వారికి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయ మర్యాదలతో వేదపండితులతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. తరువాత వారికి గురుదక్షిణామూర్తిఆ లయం వద్ద వారికి వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు, స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలను చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అందజేసారు. డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్.కృష్ణారెడ్డి టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, ప్రత్యేకాహ్వానితులు చింతామణి పాండులు,నగరి నియోజకవర్గ పరిశీలకులు చిందేపల్లి మధుసూధనరెడ్డి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## అభివృద్ధి పథంవైపు అడుగులు

**- జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు**



చిత్తూరు, జనవరి 2 ప్రభాతవార్త : ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించి జిల్లాను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు పేర్కొన్నారు. జడ్పీ చైర్మన్ ఛాంబర్‌లో మంగళవారం జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జడ్పీ వైస్ ఛైర్మన్ రమ్య, జడ్పీ మహిళా సంక్షేమ స్టాండింగ్ కమిటీ ఛైర్‌పర్సన్ భారతిలను నూతన సంవత్సరం పురస్కరించుకొని సన్మానించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం అర్హత వున్న ప్రతి ఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తోందని, అధికారులు క్షేత్ర స్థాయిలో అర్హులను గుర్తించి వారికి ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు చేపట్టి అమలు చేశారన్నారు. ఈ నెల నుండి సామాజిక పెన్షన్ల మొత్తంను 3 వేల రూపాయలకు లబ్దిదారులకు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఇ చంద్రశేఖర్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఇఇ చంద్రశేఖర్‌రెడ్డి, పిఐయు ఇఇ రమణయ్య, డ్వామా పిడి గంగాభవానీ, జిల్లా పరిషత్ సిబ్బంది, పంచాయతీరాజ్ అసోసియేషన్ నాయకులులు పాల్గొన్నారు.

## గోవిందదామం నూతన కార్యవర్గం ఏర్పాటు



తిరుపతి,జనవరి 2ప్రభాతవార్త: తిరుపతిలో గోవిందదామంనూతన కార్యవర్గం ఏర్పాటైంది. నూతన అధ్యక్షుడిగా మాగం హేమచందర్, కార్యదర్శిగా లక్ష్మీదేవి, కోశాధికారిగా జీవన్‌కుమార్ నియమితుల య్యారు. పూర్వపు అధ్యక్షుడు ఆదం సుధాకర్‌రెడ్డి గోవిందదామం సంకల్పసిద్ది మహాగణపతి ఆలయంలో మంగళవారం ప్రమాణ స్వీకారం చేయించారు. టిటిడి విశ్రాంత ఉద్యోగిని ఆదిలక్ష్మి పదివేల రూపాయలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థల ప్రతినిధులు, దాతలు, రోటరీ క్లబ్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మోహన్‌రాజులు పాల్గొన్నారు.

## నరేంద్రమోడీ సంక్షేమ పథకాల లబ్దిదారులతో ముఖాముఖి



.శ్రీకాళహస్తిరూరల్, జనవరి 2 ప్రభాతవార్త : నరేంద్రమోడీ సంక్షేమ పథకాల లబ్దిదారులతో కోలా ఆనంద్ ముఖాముఖి కార్యక్రమాలను నిర్వహించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి సూచనలతో ఏర్పేడు మండలంలోని ఎండిపుత్తూరు, మునగలపాళెం, రూరల్ మండలంలోని జగ్గరాజుపల్లి, వాంపల్లి పంచాయతీలో 'వికసిత్ భారత్ సంకల్పయాత్ర' కార్యక్రమాన్ని రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గ కన్వీనర్ కోలా.ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కేంద్రప్రభుత్వం నరేంద్రమోడీ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని పంచాయతీ, మండల అధికారులకు తెలిపారు. అనంతరం లబ్దిదారులకు ఉజ్వల పథకం కేంద్ర గ్యాస్ కనెక్షన్లు, ఉచిత రేషన్‌బియ్యం, హెల్త్‌కార్డు, రైతులకు సబ్సిడీ ఎరువులు, విశ్వకర్మ యోజన, ఉపాధిహామీ, పిఎం కిసాన్ క్రెడిట్‌కార్డులు కేంద్ర సంక్షేమ పథకాలు గురించి వివరించిన తర్వాత వాటిని సక్రమంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రతినిధులను, అధికారులను, కార్యకర్తలను కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అసెంబ్లీ కో కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, మండల అధ్యక్షులు కూనాటి నాగరాజు, ఈగలబాలాజీ, మండల ఇన్‌ఛార్జి కుప్పా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పాలన మారాలంటే... పవన్ రావాలి...

**37వ వార్డు జనసేన నేతలతో డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్**

**నడివీధి గంగమ్మకు మొక్కులు చెల్లించిన జనసేన జిల్లా అధ్యక్షులు**



తిరుపతి టౌన్, జనవరి 2 ప్రభాతవార్త : పాలన మారాలంటే పవన్ కళ్యాణ్ అధికారంలోకి రావాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక 37వ వార్డులోని గిరిపురంలో ఉన్న నడివీధి గంగమ్మ, వినాయకస్వామి ఆలయాలను సందర్శించి స్వామి, అమ్మవార్లను వేరువేరుగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న జనసేన నేతలు, స్థానికులతో ముచ్చటించారు. రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తోందని, తిరుపతిలో జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్థి గెలిచి తీరుతారని స్థానికులు ఆయనకు తెలిపారు. 37వ వార్డు ఇన్చార్జి పురుషోత్తం తన ఇంటిని పార్టీ కార్యాలయంగా మారుస్తానని తెలిపారు. త్వరలోనే అందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామని జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ యాదవ్, జిల్లా కార్యదర్శి, బాటసారి, తిరుపతి నగర ఉపాధ్యక్షులు పార్ధు, సీనియర్ యువ నాయకులు చందు, కార్యదర్శులు కిరణ్ కుమార్, రవి, బాలాజీ, హేమంత్, పురుషోత్తం రాయల్, మనోజ్ కుమార్, గౌస్‌భాషా, అర్బన్ అధ్యక్షులు సాయి, జనసైనికులు మోహిత్, బాలాజీ, నవీన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలి..!

**జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్**

**చౌకదుకాణాలను ఆకస్మిక తనిఖీలో జేసి**



చంద్రగిరి, జనవరి 2 ప్రభాతవార్త: రేషన్ షాపుల ద్వారా ప్రజలకు అందిస్తున్న నిత్యవసర సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ అన్నారు. మండలంలో మంగళవారం ఆయన నిత్యవసర ప్రజాపంపిణీ కేంద్రాలను, గోడౌన్‌లను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా దోర్నకంబాలలో ఎండియు వాహనం ద్వారా రేషన్ పంపిణీని స్వయంగా పరిశీలించారు. బయోమెట్రిక్ ద్వారా బియ్యం, రాగులు, చక్కెర, కందిపప్పు తదితర నిత్యవసర వస్తువులను సక్రమంగా అందిస్తున్నారా అంటూ మహిళలను ఆరా తీశారు. ఇక్కడి నుండి చంద్రగిరిలోని పౌరసరఫరాల సంస్థ గోడౌన్‌ను తనిఖీ చేసి, పిడిస్ స్టాక్ , పంపిణీ వివరాలను డిఎం సుమతిని అడిగితెలుసుకున్నారు. ఇక్కడి నుండి తొండవాడలోని రేషన్ దుకాణానికి చేరుకుని ఆకస్మిక తనిఖీ నిర్వహించడంతో పాటు ప్రజలతో ప్రజా పంపిణీపై ఆరాతీశారు. ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజా రఘువీర్, తహశీల్దార్ శిరీషా, టిడి జయచంద్ర, డిటి యుగంధర్, విఆర్ఓ మునస్వామి, తదితరులు వున్నారు.

## చేసిన అక్రమాలు చాలు!

**- ఎమ్మెల్యే ఎంఎస్ బాబుపై ఐరాల ఎంపిటిసీ బహిరంగ లేఖ**

చిత్తూరు, జనవరి 2 ప్రభాతవార్త: ఎమ్మెల్యేగా వుంటూ నియోజకవర్గ పరిధిలో చేసిన అక్రమాలు చాలని, ఇక సెలవు తీసుకోవచ్చునని ఐరాల మండల ఎంపిటిసీ లోకేశ్వరరెడ్డి ఎమ్మెల్యే ఎంఎస్ బాబుకు లేఖ రాశారు. బినామీ పేర్లతో జాతీయ రహదారి ప్రక్కన 1.65 ఎకరాల భూమిని ఫెన్సింగ్ చేసుకొన్నారని, షిఫ్ట్ ఆపరేటర్లుగా విధుల్లో చేర్చడానికి ఒకొక్కరి నుండి రూ.5 నుండి రూ.10 లక్షలు తీసుకొన్న మాట వాస్తవమా! కాదా! ప్రతి మండలంలో గ్రూపు రాజకీయాలు చేసి సొంత లాభాలకు వాడుకోలేదా! జడ్పీటిసీ, ఎంపిటిసీ టిక్కెట్లు అమ్ముకొని అభ్యర్థుల నుండి డబ్బులు తీసుకోలేదా! ఐరాల మండలంలో ఇసుక దందా చేసి డబ్బులు దండుకోలేదా! మీరు ప్రచారానికి వెళ్ళినపుడు మీరంటే నచ్చని గ్రామస్తులు ఊరు ఖాళీ చేసి వెళ్ళిపోలేదా! అని ఎంపిటిసీ లోకేశ్వరరెడ్డి బహిరంగ లేఖ రాశారు.

**CHANGE OF NAME**

I,**KAMALOORI ASHRIFA** (old Name), R/at HNo.5-59, Diguvaveedhi, Kalluru, Pulichela, Chittoor Dist. A.P. I have chan ged my name to **PAIDIKALLA ASHRIFA** W/o PAIDIKALLA JAVED (New Name)